:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(14.10.2020)**

**01.** పల్లవి : అంతయు నీవే హరి పుండరీకాక్ష ।
చెంత నాకు నీవే శ్రీ రఘురామా ॥ ॥ అంతయు ॥

**02.** చరణం : కులమును నీవే గోవిందుడా, నా- ।
కలిమియు నీవే కరుణానిధీ ।
తలపును నీవే ధరణీధరా, నా- ।
నెలవును నీవే నీరజనాభా ॥ ॥ అంతయు ॥

**03.** చరణం : తనువును నీవే దామోదరా, నా- ।
మనికియు నీవే మధుసూదనా ।
వినికియు నీవే విఠ్ఠలుడా, నా- ।
వెనక ముందు నీవే విష్ణుదేవుడా ॥ ॥ అంతయు ॥

**04.** చరణం : పుట్టుగు నీవే పురుషోత్తమా కొన ।
నట్టగడుము నీవే నారాయణా ।
యిట్టె శ్రీ వేంకటేశ్వరుడా నాకు ।
నెట్టన గతి యింక నీవే నీవే ॥ ॥ అంతయు ॥

\- - -